క్లుప్తంగా

అలరించిన సంగీత విభావరి



సిరిసిల్ల: సిరిసిల్ల సాయినగర్లో సోమవారం రాత్రి జరిగిన సంగీత విభావరి ఆకట్టుకుంది. ప్రముఖ గాయకుడు జడల రమేశ్ ఆధ్వర్యంలో గాయకులు భక్తి గీతాలతో అలరించారు. నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా సాయినగర్ వినాయక మండపం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. గాయకులు, పాటలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో శ్రీసాయి నగర్ మండప అధ్యక్షుడు గొప్ప దేవయ్య, సిరిసిల్ల టౌన్ సీఐ కస్పరాజు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య, గుండ్లపల్లి గౌతం, స్థానికులు రాపల్లి నరేందర్, గాజుల ఉమాకాంత్, తోట శంకరయ్య, గోవిందు లక్ష్మీనారాయణ, గాజుల మల్లేశం, శ్రీరాముల వెంకటేశం నాయిని మాధవరావు, వొజ్జల అగ్గి రాములు, జూపల్లి శ్రీనాథ్ రావు, శ్రీ సాయి గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా నిమజ్జనోత్సవం



నిమజ్జనోత్సవంలో కోలాటమాడుతున్న సంస్కృత కళాశాల విద్యార్థినులు

వేములవాడ: రాజన్న ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రాజరాజేశ్వర సంస్కృత విద్యా సంస్థలలో మూడు రోజులపాటు భక్తశ్రద్ధలతో ప్రత్యేక పూజల అనంతరం మంగళవారం విద్యార్థుల కోలాటాల మధ్య వినాయకుని నిమజ్జనోత్సవం వైభవంగా జరిగింది. ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ రమాదేవి, సూపరింటెండెంట్ శ్రీనివాసశర్మ, బోధన సిబ్బంది రామకృష్ణగౌడ్, డాక్టర్ ప్రకాశ్, భక్తర్, డాక్టర్ తిరుపతి, అనిత, నాగజ్యోతి, రవి, సుమలత, శ్రీలత, శిరీష, తిరుపతిరెడ్డి, వార్డెన్ లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

16న వేములవాడలో నిమజ్జనం

వేములవాడ: వేములవాడలో గణేశ్ నిమజ్జనోత్సవం ఈనెల 16న నిర్వహించనున్నట్లు బీ జేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మంగళవారం తెలిపారు. మంట పాల నిర్వాహకులు ఆ మేరకు కుంకుమ పూజ లు, అన్నదానాలు పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

వేములవాడ/వేములవాడఅర్బన్: మిడ్ మానేరులో గత ప్రభుత్వం వర్షాకాలం ప్రారంభంలోనే మత్స్యకారుల జీవనోపాధి కోసం మిశ్రమ చేపల పెంపకం చేపట్టిందని, అప్పుడు సుమారుగా 30 లక్షల చేప పిల్లలు ప్రతి సంవత్సరం మధ్యమానేరు జలాశయంలో వదిలారని వేములవాడ బీజేపీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు అన్నారు. ముంపునకు గురైన 13 గ్రామాలతో పాటు వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీలతో కలిపి చేపల వేటలో 5వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ఇప్పటివరకు ఈ ప్రభుత్వం మధ్యమానేరులో చేపల పెంపకం చేపట్టకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం చేపపిల్లల పెంపకం చేపట్టి మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు.

సస్యరక్షణ చర్యలతో పంటలను కాపాడుకోవాలి

రుద్రంగి: రైతులు సస్యరక్షణ చర్యలతో పంటలను కాపాడుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.కె.మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం వరిలో జింకుధాతు లోపం, బాక్టీరియా ఎండాకు తెగులు సోకే అవకాశం ఉందన్నారు. వీటి నివారణకు పొలంలోని మురుగు నీటిని తీసివేయాలని, వర్షాభావ పరిస్థితుల్లో ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని వాయిదా వేయాలని సూచించారు. వర్షాలు తగ్గాక ఎరువులు, పురుగు మందులతో చీడపీడల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

గంభీరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బ్యాంకింగ్, ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఐ కౌన్సిలర్ రమేశ్ మాట్లాడుతూ.. ఆర్‌బీఐ ఏర్పడి 90ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిగ్రీ విద్యార్థులకు ఆర్‌బీఐ-90 అనే పేరుతో క్విజ్ పోటీలు నిర్వహిస్తోందని, పాల్గొనే విద్యార్థులు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. క్విజ్ పోటీలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈనెల 19నుంచి 21వరకు ఉదయం 9గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. తొలి మూడుస్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ. 10లక్షలు, రూ.8లక్షలు, రూ.6లక్షలు నగదు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, ఆర్‌బీఐ కౌన్సిలర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రం శివారులో పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన వాహనపత్రాలు లేనివారికి జరిమానాలు విధించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

గణనాథుడికి ఘనంగా పూజలు



కోనరావుపేటలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న మహిళలు



బోయినపల్లి: కృష్ణానగర్ గణపతి మండపంలో భక్తుల పూజలు

వేములవాడ: పట్టణంలోని పాత ఆంధ్రాబ్యాంక్ ముందు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి హోమం వైభవంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆయా గ్రామాల్లో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.

బోయినపల్లి: మండలకేంద్రంతో పాటు వెంకట్రావుపల్లి, కొదురుపాక, మాన్వాడ, కొత్తపేట, తడగొండ తదితర గ్రామాల్లోని గణపతి మండపాల్లో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గణపతికి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండలంలో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

ఎల్లారెడ్డిపేట: బండలింగంపల్లిలో ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కుంకుమపూజల్లో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తులకు అన్నదానం చేశారు. యూత్ సభ్యులు బాలకిషన్, ఎల్లం, మహ్మద్ అహ్మద్, హరికృష్ణ, రమేశ్, అంజయ్య, మాజీ సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

చందుర్తి: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల దోహదపడతాయని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని మర్రిగడ్డ ఎల్లమ్మ ఆలయంలో గౌడసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాలు, దొంగతనాలను నియంత్రించవచ్చన్నారు. మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఏఎస్సై బాపు, గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నేతలు



సిరిసిల్ల టౌన్: మహేశ్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సంగీతం శ్రీనివాస్, తదితరులు

సిరిసిల్లటౌన్: టీపీసీసీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌ను మంగళవారం సిరిసిల్ల కాంగ్రెస్ నేతలు కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, పద్మశాలి సంఘం సిరిసిల్ల అధ్యక్షుడు గోలి వెంకటరమణ తదితరులున్నారు.

గంభీరావుపేట: టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్‌ను మండల గౌడ సంఘం నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. గౌడ సంఘం నాయకులు పల్లె లక్ష్మణ్‌గౌడ్, పులి లక్ష్మీపతిగౌడ్, కామారెడ్డి హన్మండ్లు, భిక్షపతి గౌడ్, బంగ్ల రాజుగౌడ్, సాయబుగారి లక్ష్మణ్‌గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ, తాళ్ల బాలాగౌడ్‌లు ఉన్నారు.

చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

వేములవాడరూరల్: చోరీ కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి తెలిపారు. వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం వివరాలు వెల్లడించారు. మండలంలోని మల్లారం గ్రామం రాజానగర్‌కు చెందిన శ్రీరాముల శ్రీనివాస్ తన ఇంటికి రంగు వేయడానికి వేములవాడకు చెందిన నందెల్లి అనిల్‌కుమార్, సయ్యద్ అఫ్రోజ్‌లను మాట్లాడుకున్నాడు. వారు నెల రోజులుగా రంగు వేస్తున్నారు. ఈనెల 8న శ్రీనివాస్ తనభార్యతో కలిసి బెజ్జంకి వెళ్లాడు.తిరిగి వచ్చేసరికి ఇంట్లో ఉన్న హ్యాండ్ బ్యాగ్ కనిపించలేదు. అందులో 25 గ్రాముల బంగారం ఉంది. చోరీ జరిగిందని నిర్ధారించుకొని, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరిపారు. ఇంటికి కొద్ది దూరంలో బ్యాగ్ కనిపించింది. దానిపై కలర్ ఉండటంతో ఇంటికి రంగు వేయడానికి వచ్చినవారిని మంగళవారం రా జానగర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి బంగారం స్వాధీనం చేసుకొని, అరెస్టు చేశామని ఏఎస్పీ పేర్కొన్నారు. చోరీకేసును ఛేదించిన సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి, సిబ్బంది తిరుపతి, శంకర్, యాకూబ్,రాజశేఖర్,వెంకటేశ్‌ను అభినందించారు.



తంగళ్లపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, తదితరులు



ఎల్లారెడ్డిపేటలో నివాళి అర్పిస్తున్న నాయకులు

‘చాకలి ఐలమ్మ’కు ఘన నివాళి

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఆమెకు ఘన నివాళి అర్పించారు. జిల్లా కేంద్రంలో, మండలకేంద్రాలు, గ్రామాల్లో ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిరిసిల్ల పట్టణంలో ఐలమ్మ విగ్రహానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అధికారులు, రజకసంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్

టీటీఎల్‌ఎఫ్ ఆధ్వర్యంలో పట్టభద్ర ఓటర్ల నమోదు

సిరిసిల్లకల్చరల్: తెలంగాణ టీచర్స్, లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో పట్టభద్ర ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రారంభించారు. వివిధ పాఠశాలలు, కళాశాలల్లో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫోరం అధ్యక్షుడు మాసం రత్నాకర్, ప్రతినిధులు రామచంద్రారెడ్డి, వంగపెల్లి రాజేశ్వర్, కనపర్తి జగదీశ్వర్, సుద్దాల మధుసూదన్, వొడ్నాల శేఖర్‌బాబు, కాసారపు రామకృష్ణ, శ్రీకాంత్, నవీన్, హరీశ్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కోనరావుపేట: సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డీఎస్‌డీవో విజయలక్ష్మి అన్నారు. మండలంలోని ధర్మారంలోని ఎస్సీ హాస్టల్‌ను మంగళవారం సందర్శించారు. హాస్టల్‌లోని విద్యార్థులకు దుప్పట్లు, బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. వసతి గృహంలోని ప్రహరీని పరిశీలించారు. వర్షాకాలంలో హాస్టల్‌లో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. ఆమె వెంట వార్డెన్ శ్రీనివాస్ ఉన్నారు.

● పోగొట్టుకున్న సొమ్ము అప్పగింత

చందుర్తి: రోడ్డుపై పోగొట్టుకున్న నగదును బాధితుడికి అప్పగించి హోటల్ యాజమాని మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణానికి చెందిన బాస నగేశ్ అనే కిరాణ వ్యాపారి సిరిసిల్ల జిల్లాకేంద్రంలో ఉన్న బంధువుల ఇంటికెళ్లాడు. తిరిగి బైక్‌పై వెళ్తున్న క్రమంలో చందుర్తి బస్టాండ్ ప్రాంతంలో డ్రైవింగ్ లైసెన్స్, రూ. 10వేల నగదు జేబులోంచి కింద పడిపోయాయి. మండలకేంద్రానికి చెందిన శ్రీ రేణుకా ఎల్లమ్మ హోటల్ యాజమాని బుర్ర రాజుకు దొరకగా డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా నగేశ్ ఆచూకీ తెలుసుకొని నగదు, డ్రైవింగ్ లైసెన్స్‌ను అప్పగించారు. పోగొట్టుకున్న సొమ్మును తిరిగి అందించడంతో బాస నగేశ్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

● విజయవంతం చేయాలి

సిరిసిల్ల అర్బన్: తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంతం రవి పిలుపునిచ్చారు. ఈనెల 11న తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు బద్దం ఎల్లారెడ్డి స్వగ్రామం ఇల్లంతకుంట మండలం గాలిపల్లిలో బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. 12న కామ్రేడ్ సింగిరెడ్డి భూపతిరెడ్డి స్వగ్రామం తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్‌లో, 13న కామ్రేడ్ తిరుపతిరెడ్డి గ్రామం చందుర్తి మండలం బండపల్లిలో ఆయన స్తూపం వద్ద, 14న మాన్వాడ ఆనందరావు స్వగ్రామం బోయినిపల్లి మండలం మాన్వాడలో, 15న తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గుమ్మి పుల్లయ్య స్తూపం వద్ద సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

● సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

ముస్తాబాద్: వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీఎల్‌పీవో జోగం రాజు అన్నారు. ముస్తాబాద్ మేజర్ పంచాయతీలో పలు వార్డులను డీఎల్‌పీవో రాజు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. అనంతరం పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. ఎంపీవో బీరయ్య, పంచాయతీ కార్యదర్శి రమేశ్, భిక్షపతి, నరేశ్, రాజు,రవి తదితరులున్నారు.

● 15న రాత పరీక్ష

సిరిసిల్ల అర్బన్: సిరిసిల్ల డివిజన్ పరిధిలోని గ్రామాల్లో ఖాళీగా ఉన్న చౌకధరల దుకాణాలకు ఈ నెల 15న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు సిరిసిల్ల పట్టణంలో రాత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని స్పష్టంచేశారు.

● బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

కోనరావుపేట: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన పిట్టల రాములు అనే రైతు మృతిచెందగా బాధిత కుటుంబానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో రూ.50 వేల చెక్కు అందజేశారు. ఇక్కడ డెయిరీ చైర్మన్ ఆసరి ఎల్లయ్య, కార్యదర్శి నక్క పర్శరాములు, సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

● ఇనుము చోరీ

గంభీరావుపేట : మండలకేంద్రం నుంచి లింగన్నపేట గ్రామానికి వెళ్లే మార్గమధ్యలో మానేరు వాగు బ్రిడ్జికి సంబంధించిన ఇనుప రాడ్‌లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నలుగురు దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. వారిలో కడమంచి రమేశ్‌ను పట్టుకొని రిమాండ్‌కు తరలించామని, మిగిలిన ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. రెండు క్వింటాళ్ల ఇనుప రాడ్‌లను తరలించేందుకు ఉపయోగించిన ట్రాలీని పట్టుకొని సీజ్ చేశామని ఎస్సై తెలిపారు.

● ఉచిత వైద్యశిబిరం

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ అంబేడ్కర్ సంఘ భవనంలో మంగళవారం బోయినపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. 64 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమున్న వారికి మందులు అందించినట్లు పేర్కొన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సూపర్‌వైజర్ శశి, ఏఎన్‌ఎం వసంత, ఆశా కార్యకర్తలు అనసూయ, సునీత ఉన్నారు.

● కంటి వైద్యశిబిరం

ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం నామాపూర్ మోడల్‌స్కూల్‌లో వైద్యాధికారి ప్రకాశ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించి, పలువురికి కంటి అద్దాలను అందించారు. మందులను అందజేశారు. ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

● కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి ఆదర్శ రైతు పరస్పర సహకార సంఘం అధ్యక్షుడిగా ముత్యాల కిషన్‌రెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం సమావేశమైన రైతులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా పన్నాల రవీందర్ రెడ్డి, ఎల్లాల రంగారెడ్డి, బుర్ర బాలయ్య, తీపిరెడ్డి మహేందర్ రెడ్డి, తీపిరెడ్డి మల్లారెడ్డి, రెడ్డవేని మల్లేశం, కాటిపెల్లి వేణురెడ్డి, తక్కళ్ల ఎల్లారెడ్డి ఎన్నికయ్యారు.

● అడవిపందుల దాడిలో పంట ధ్వంసం

కోనరావుపేట: మండలంలోని మర్తనపేట గ్రామంలో అడవిపందుల దాడిలో వరిపంట ధ్వంసమైంది. గ్రామానికి చెందిన ముంద్రాయి విజయ్‌కుమార్, ఏషె మొండయ్య, బోనాల నారాయణ రైతులు సాగుచేస్తున్న వరి పంటలను అడవిపందులు మంగళవారం తెల్లవారుజామున ధ్వంసంచేశాయి. ఈ దాడిలో నాలుగెకరాలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు పేర్కొన్నారు. తమకు నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.

● మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

తంగళ్లపల్లి: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండెపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు చేస్తున్న నిరసన మంగళవారంతో 24వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా వేతనాలు ఒకటో తేదీన చెల్లించాలని, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. ప్రిన్సిపాల్ మేడిపల్లి రమేశ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బాలరాజు, అంజయ్య, శోభారాణి, రేణుక, జ్యోతి, సరిత, ప్రభాకర్, శివకుమార్ రెడ్డి, కవిత, సత్యనారయణ, నరేందర్ రెడ్డి, జిశ తదితరులు పాల్గొన్నారు.

● పోక్సో చట్టంపై అవగాహన

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంపై ఎస్సై ఎల్లయ్య గౌడ్ మంగళవారం అవగాహన కల్పించారు. ఎవరైనా వేధిస్తే తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు ఉంటాయని, సైబర్ క్రైం మైనర్ డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.

● మాలల ఐక్యవేదిక గ్రామ కమిటీలు

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్, కనగర్తి గ్రామాల్లో మాలల ఐక్యవేదిక గ్రామ కమిటీలు ఏర్పాటు చేసినట్లు మండల కన్వీనర్ మాందాల శ్రీనివాస్ తెలిపారు. కనగర్తిలో అధ్యక్షుడిగా పులి దేవరాజు,ఉపాధ్యక్షుడిగా బత్తుల రవి, ప్రధానకార్యదర్శిగా బత్తుల రమేశ్, కోశాధికారిగా మాదం పద్మాకర్, సలహాదారులుగా పులి శ్రీహరి, సింగం నారాయణ, బత్తుల నడిపి ముత్తయ్య, కురుకుంట్ల లింబయ్య, గొట్టి ఎల్లయ్య, పులి రాజేశ్, సింగం లక్ష్మణ్, మాదం నాంపెల్లి ఎన్నికయ్యారు. నిజామాబాద్‌లో అధ్యక్షుడిగా జంగిలి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బాస ప్రసాద్, ప్రధానకార్యదర్శిగా మాదాస్ రవీందర్, కార్యదర్శి సంటి ప్రసాద్, సలహాదారులుగా జంగిలి దేవయ్య, మ్యాదరి లింగం, బంటు



వేములవాడ అర్బన్: వేములవాడ మండలం చింతాల్‌ఠాణా గ్రామంలోని రహదారులు వర్షానికి గుంతలమయంగా మారాయి. దీంతో రోడ్లపై గుంతల్లో నీరు నిలిచి రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలి.

సంప్రదించాల్సిన అధికారి: సాయి, గ్రామ పంచాయతీ కార్యదర్శి
ఫోన్ నంబర్ : 6302844545

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



సిరిసిల్లటౌన్: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈమేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా 68 వెల్‌నెస్ సెంటర్లు, 15 పీహెచ్‌సీల్లో ప్రత్యేక ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ వసంతరావు మాట్లాడుతూ...ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటింటి సర్వేలో లార్వా ఉన్న కంటైనర్లు తొలగించారు. జ్వరం, తదితర వ్యాధులతో బాధపడుతన్న వారికి ఉచితంగా మందులు అందించారు. 83 వైద్యశిబిరాల్లో 2007 మందికి పరీక్షలు చేసి 193 మందికి జ్వరం ఉన్నట్లుగా గుర్తించి చికిత్స అందించారు. వైద్యారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు లేకుండా రుణమాఫీ చేయాలి



ముస్తాబాద్: మండలంలోని గూడెంలో రుణమాఫీపై వ్యవసాయాధికారులు మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు రూ.2లక్షలకు పైగా ఉన్న రుణమాఫీ తమకు వర్తించలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనలు లేకుండా రుణమాఫీ చేసి తమను ఆదుకోవాలని అధికారులను మాజీ ఎంపీటీసీ చిట్నేని శ్రీనివాస్‌రావు కోరారు. రైతుల నుంచి అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. ఏఈవో సౌమ్య, నాయకులు ఎల్లాగౌడ్, బాలయ్య, రైతులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే ప్రభుత్వ ఆర్డర్లు

సిరిసిల్లటౌన్: పోరాటాల మూలంగానే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల కోసం చీరల ఆర్డర్లను ప్రకటించిందని వామపక్షాల నేతలు అన్నారు. సీపీఐ, సీపీఎం నాయకులు వేర్వేరుగా వారి కార్యాలయాల్లో మంగళవారం ప్రెస్‌మీట్లు నిర్వహించి మాట్లాడారు. సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ, అనుబంధ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితంగానే సీఎం స్పందించారని పేర్కొన్నారు. సీపీఎం నాయకులు మూశం రమేష్, కోడం రమణ, సీపీఐ నాయకులు పంతం రవి, తదితరులు పాల్గొన్నారు.

నెమలికి వైద్యం

బోయినపల్లి: మండలకేంద్రానికి చెందిన నారాయణ అనే రైతు వరి చేనులో మంగళవారం అస్వస్థతకు గురైన నెమలి ఉండగా స్థానిక నాయకులు గుంటి శంకర్, ప్రభాకర్, సుధాకర్‌కు నారాయణ విషయం తెలిపాడు. వారు వేములవాడ ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా బోయినపల్లి ఎఫ్‌బీవో అనిత, టీఏ ప్రసాద్ చేరుకొని నెమలిని వేములవాడ ఎఫ్ఆర్వో కార్యాలయానికి తరలించారు. వెటర్నరీ డాక్టర్ తన సిబ్బందితో చికిత్స అందించినట్లు ఎఫ్‌బీవో అనిత తెలిపారు. పొలాల్లో పురుగు మందులు చల్లిన తర్వాత నీరు తాగి అస్వస్థతకు గురై ఉంటుందని భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

దేవయ్యకు సన్మానం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన కళాకారుడు ఏర్పుల దేవయ్య గిద్దెగళం గద్దర్ అవార్డు అందుకోగా కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, తదితరులన్నారు.

● పవన్‌రాజ్‌కు సన్మానం

వేములవాడ: పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఉప్పుల పవన్‌రాజ్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సాధించాడని ప్రి న్సిపాల్ దరక్షన్ వస్పియా తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌రాజ్‌ను ఘనంగా సన్మానించారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	04	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	33	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	08	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	03	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	11	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	29	560
నందీశ్వర సూట్స్	04	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	32	448
పార్వతీపురం స్పెషల్	11	672
పార్వతీపురం సాధారణ	19	336

- వేములవాడ

సదరం శిబిరం సందర్శన



వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన సదరం శిబిరాన్ని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించారు. ఆర్థో వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తుండగా పరిశీలించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, ఆర్థో డాక్టర్ అనిల్‌కుమార్, డీఆర్డీవో ఏపీఎం పాపారావు తదితరులు ఉన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రసాదం



ప్రసాదం అందిస్తున్న ఉపాసకులు రవిచంద్రశర్మ

గంభీరావుపే: మండలంలోని నాగంపేటకు చెందిన శక్తిపీఠం అమ్మవారి ఉపాసకులు రాచర్ల రవిచంద్రశర్మ మాజీ సీఎం కేసీఆర్‌కు అమ్మవారి ప్రసాదం మంగళవారం అందించారు. అమ్మవారి అనుగ్రహం ఎప్పుడు ఉంటుందని ఆశీర్వదించారు.

లడ్డూ ప్రసాద వితరణ

గంభీరావుపేట: మండలకేంద్రంలోని వినాయక మండపాలకు ముస్లిం యువకుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ మంగళవారం లడ్డూప్రసాదాలను వితరణ చేశారు. దాదాపు 70 మండపాలకు లడ్డులు అందించినట్లు హమీద్ తెలిపారు. నాయకులు రాజుగౌడ్, పత్తి స్వామి, అక్కపల్లి బాలయ్య, మల్లయ్య, జంగం రాజు, యువకులు, మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.